# విజయవాడ నగర ట్రాఫిక్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.10-09-2019.**

## స్పెషల్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వాహనచోదకులకు కౌన్సిలింగ్ నిర్వహించిన ట్రాఫిక్ అధికారులు

### *లఘు చిత్రాల ప్రదర్శన ద్వారా వాహనచోదకులకు అవగాహన*

విజయవాడ నగరంలో ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకొని రోడ్లను ప్రమాద రహిత మరియు సురక్షిత ప్రయాణానికి అనువుగా మార్చడానికి ప్రయత్నిస్తున్నాము. ఈ నేపథ్యంలో విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ సి.హెచ్.డి. తిరుమలరావు ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఏడిసిపి శ్రీ టి.వి.నాగరాజు గారి పర్యవేక్షణలో విజయవాడ నగరంలోని వివిధ కూడళ్ళ నందు ట్రాఫిక్ పోలీసు అధికారులు మరియు సిబ్బంది ది.09.09.2019న స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది.

ముఖ్యంగా మైనర్ డ్రైవింగ్, స్నేక్, జిగ్‌జాగ్ డ్రైవింగ్, అతివేగం మరియు ప్రమాదకర డ్రైవింగ్, త్రిపుల్ రైడింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, ఆపోసిట్ డ్రైవింగ్, లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయడం, నో హెల్మెట్ డ్రైవింగ్ తదితర ట్రాఫిక్ ఉల్లంఘనలపై తనిఖీలు నిర్వహించి మోటారు వాహనాల చట్టప్రకారం 257 కేసులు నమోదు చేయడంతో పాటు రూ.1,00,500/-ల జరిమానా విధించి ఆయా వాహనాలను సీజ్ చేయడం జరిగింది.

అనంతరం తనిఖీల్లో కేసులు నమోదు చేసిన 50 మందికి ది.10.09.2019న బందర్‌రోడ్డు నందున్న శ్రీ కె.ఎస్.వ్యాస్ కాంప్లెక్స్ నందు కౌన్సిలింగ్ నిర్వహించి ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడం వలన కలిగే అనర్ధాల గురించి వివరించి అవగాహన కలిగించడం జరిగింది. ముఖ్యంగా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడం వలన జరిగిన రోడ్డు ప్రమాదాల లఘు చిత్రాలను ప్రదర్శించి వాహనచోదకులకు అవగాహన కలిగించడం జరిగింది.

ఈ కౌన్సిలింగ్ నందు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీ డి.శివశంకర్ గారు మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు విధిగా ట్రాఫిక్ నియమాలను పాటించాలని, వాహనదారులు విధిగా డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్, ఇన్సురెన్సు కలిగా ఉండి, హెల్మెట్ ధరించాలని సూచించారు. ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, ఓవర్ స్పీడ్ డ్రైవింగ్ చెయ్యరాదని, విధిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించి, విజయవాడ సిటీలో సగటున రోడ్ ప్రమాదములలో ఒకరు మృతిచెందుతున్నారని, వీరిలో టూవీలర్‌లను నడుపువారు ఎక్కువగా చనిపోతున్నారని తెలిపారు. ఈమధ్యకాలంలో సుప్రీమ్ కోర్టు వివిధ సందర్భాలలో ఇచ్చిన జడ్జిమెంట్స్ ప్రకారం రోడ్డు ప్రమాదం కేసులను తీవ్రతమైన కేసులుగా పరిగణించాలని సూచించడం జరిగింది. కావునా ప్రతి ఒక్కరు వాహనాలను నడుపు సమయంలో తగు జాగ్రత్తలు తీసుకుని ట్రాఫిక్ నియమాలను పాటించి అటువంటి రోడ్డు ప్రమాధాల బారిన పడకుండా, ఎదుటి వాహన దారులకు ఇబ్బంది కల్గించ వద్దని మరియు తమకు తాము ఎటువంటి రోడ్డు ప్రమాదాల భారిని పడకుండా సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని, రోడ్ ప్రమాదములు జరగకుండా తీసుకోవాల్సి జాగ్రత్తలను గురించి అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా కౌన్సిలింగ్‌కు హాజరైన కొంత మంది తల్లిదండ్రులు మాట్లాడుతూ....తమకు మోటారు వాహన చట్టాలపై అవగాహన లేకపోవడంతో వారికి ఉన్నటువంటి మోటారు బైక్‌లను వారి మైనర్ పిల్లలకు ఇచ్చినట్లు, ఈ కౌన్సిలింగ్ ద్వారా మైనర్‌లు డ్రైవింగ్ చేస్తే తల్లిదండ్రులను (వాహనదారుడు) బాధ్యులను చేస్తూ విధించే చట్టాల గురించి తెలుసుకోవడం జరిగిందని, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి పట్టుబడ్డ వారికి ఈ విధంగా కౌన్సిలింగ్ ద్వారా రోడ్డు ప్రమాదాలకు గల కారణాలు మరియు ట్రాఫిక్ నిబంధనల ఆవశ్యకతను తెలియజేయడం మంచి పరిణామమని భవిష్యత్తులో ఇటువంటివి పునావృత్తం కాకుండా తగు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

ఈ కౌన్సిలింగ్ నందు ముఖ్యంగా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడం వలన జరిగిన రోడ్డు ప్రమాదాల లఘు చిత్రాలను ప్రదర్శించి వాహనచోదకులకు అవగాహన కలిగించడం జరిగింది.

ఈ కౌన్సిలింగ్ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్‌లు శ్రీ డి.శివశంకర్, శ్రీ రావి సురేష్ రెడ్డి గారు, ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొని ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘనల వలన కలిగే అనర్ధాల గురించి వాహనచోదకులకు వివరించి అవగాహన కలిగించడం జరిగింది.

---xx---